

మంత్రి సత్యవతి రాథోడ్, నమస్తే తెలంగాణ ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తి, తెలంగాణ టుడే ఎడిటర్ శ్రీనివాస్ రెడ్డి, సీజీఎం ఆపరేషన్స్ శ్రీనివాస్, దర్శకుడు అనిల్ రావిపూడి, కేఫ్ నిలోఫర్ చైర్మన్ బాబురావు నుంచి జ్ఞాపికలను అందుకుంటున్న గాన కచేరి బృందం.. ప్రజ్ఞ, సుశ్రుత, మేఘన, లాస్యశ్రీ



నమస్తే తెలంగాణ నుంచి గిఫ్ట్ వోచర్స్ అందుకుంటున్న సింగర్స్ సుశీల, లక్ష్మమ్మ, అనసూయ, శాంతమ్మ, కలమ్మ



హోప్ అడ్వర్టయిజింగ్ డైరెక్టర్ కేఎస్ రావు

# కనుల పండుగగా..

## వైభవంగా ముగిసిన దసరా షాపింగ్ బొనాంజా

## బంపర్ డ్రాలో నిస్సాన్ మెగ్నెట్ కారును గెల్చుకున్న పీఎస్ మూర్తి

సిటీబ్యూరో, అమీర్‌పేట/ఖైరతాబాద్ : నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే సంయుక్తాధ్వర్యంలో పది రోజుల పాటు పండుగ వాతావరణంలో జరిగిన దసరా షాపింగ్ బొనాంజా ఆహ్లాదంగా ముగిసింది. ప్రతి రోజూ విజేతలకు విలువైన బహుమతులు ప్రదానం చేసి వారిలో సంతోషాన్ని నింపింది. బంపర్ లక్కీ డ్రా ముగింపు కార్యక్రమం టూరిజం ప్లాజాలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలను ముఖ్య అతిథులుగా స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, ప్రముఖ డైరెక్టర్ అనిల్ రావిపూడి, నమస్తే తెలంగాణ ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తి, తెలంగాణ టుడే ఎడిటర్ శ్రీనివాస్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బంపర్ డ్రాలో భాగంగా మంత్రి సత్యవతి రాథోడ్ కూపన్ తీయగా, అనిల్ రావిపూడి విజేతను ప్రకటించారు. బంపర్ డ్రాలో నిస్సాన్ మెగ్నెట్ కారును లాల్‌దర్వాజకు చెందిన పీఎస్ మూర్తి గెల్చుకున్నారు. మంత్రి స్వయంగా ఆయనకు ఫోన్ చేసి అభినందించారు. నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే దినపత్రికల కృషిని మంత్రి కొనియాడారు. కార్యక్రమంలో అడ్వర్టయిజింగ్ జీఎం సురేందర్‌రావు, సీజీఎం (ఆపరేషన్స్) శ్రీనివాస్, సర్క్యులేషన్ జీఎం రాంరెడ్డి, కేఫ్ నిలోఫర్ చైర్మన్ బాబురావు తదితరులు హాజరయ్యారు.



గులాబీల జెండాలమ్మ గాన బృందం



నిస్సాన్ మోటార్స్ రీజనల్ మేనేజర్ అశోక్ కుమార్ రెడ్డి, వైబ్రెంట్ నిస్సాన్ జనరల్ మేనేజర్ శేఖర్



ఇండో బ్రిటీష్ అడ్వాన్డ్స్ పెయిన్ క్లినిక్ మీడియా మేనేజర్ ప్రశాంత్

## శాస్త్రీయ సంగీతం.. బతుకమ్మ పాటలు

దసరా బొనాంజా వేడుకకు ముందు ఏర్పాటు చేసిన శాస్త్రీయ సంగీతం ఆకట్టుకున్నది. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గంలోని తాండ్రకు చెందిన కళాకారులు లక్ష్మమ్మ, సుశీల, అనసూయ, శాంత, కలమ్మ బృందం ఆలపించిన బతుకమ్మ పాటలు ఉత్సాహాన్ని నింపాయి. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం, ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భావం, సీఎం కేసీఆర్ త్యాగచరిత్రలను గేయ రూపంలో ఆలపించి అలరించారు. కాగా, వీరు ఇటీవల ఆలపించిన 'గులాబీల జెండాలమ్మ.. గుర్తులా గుర్తించుకో....కారు గుర్తుంచుకో' పాట సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది.

## స్పాన్సర్లు వీరే..

నమస్తే తెలంగాణ, తెలంగాణ సంయుక్తంగా నిర్వహించి పది రోజుల దసరా బొనాంజా పండుగకు టైటిల్ స్పాన్సర్లుగా ది చెన్నై షాపింగ్ మాల్, ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్, ప్రధాన స్పాన్సర్లుగా సీఎంఆర్ ఫ్యామిలీ మాల్, కేఎల్ఎం ఫ్యాషన్ మాల్, గిఫ్ట్ స్పానర్లుగా బిగ్‌సీ మొబైల్స్‌తో పాటు కేఫ్ నిలోఫర్ సమర్పణ, క్రియేటివ్ పార్టనర్‌గా హోప్ అడ్వర్టయిజింగ్ ప్రైవేట్ లిమిటెడ్, టీవీ పార్టనర్‌గా టీన్యూస్, డిజిటల్ పార్టనర్‌గా హైబిజ్ టీవీ, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, నిస్సాన్, మహావీర్ గ్రూప్ (బెంజ్ అండ్ స్కోడా), కున్ హ్యుందాయ్, వెంకటరమణ మోటర్స్, వరుణ్ మోటర్స్, సుధాకర్ పైప్స్ అండ్ ఫిటింగ్, ఆర్వీ టూర్స్ అండ్ ట్రావెల్స్ కిసాన్ మాల్, జీబీఆర్ డెవలపర్స్, కలశా, వాల్యూ గోల్డ్ సంయుక్తాధ్వర్యంలో జరిగింది. చందనా బ్రదర్స్, మానేపల్లి జువెల్లర్స్, చర్మాస్, శ్రీ వేదిక్ ఎలక్ట్రానిక్స్, మురుగన్ వీల్స్ కేర్, దుర్గా కన్వెన్షన్, న్యూస్ కింగ్స్ వేర్, రామయ్య ఇనిస్టిట్యూట్స్, పీఎంఆర్ కాలేజెస్, పీఎస్ఆర్ కన్వెన్షన్, ఆంజనేయ జువెల్లర్స్, ఎంకేఆర్ డెవలపర్స్, ఇండో బ్రిటీష్ అడ్వాన్స్‌డ్ పెయిన్ క్లినిక్, ఎస్ఆర్ఆర్ ఫార్చ్యున్ ఇన్‌ఫ్రా, నమిశ్రీ బిల్డర్స్, లాస, లంస సహ సమర్పకులుగా వ్యవహరించాయి.



ఎంకేఆర్ డెవలపర్స్ ప్రతినిధి సంతోష్



పంజాబ్ నేషనల్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ రాజేశ్



కేఫ్ నిలోఫర్ చైర్మన్ బాబూరావు



సీఎంఆర్ ఫ్యామిలీ మాల్ తరపున జ్ఞాపికను అందుకుంటున్న సంస్థ మీడియా మేనేజర్ నాగమోహన్



చెన్నై షాపింగ్ మాల్ తరపున జ్ఞాపికను అందుకుంటున్న వెంకట్ రామ్



చర్మాస్ ప్రతినిధి రమేశ్



దుర్గా కన్వెన్షన్ ఎండీ శ్రీధర్‌గౌడ్



వెంకట్ రమణ మోటార్స్ జీఎంలు అనిల్, రవీంద్ర కుమార్



కేఎల్ఎం ఫ్యాషన్ మాల్ తరపున జ్ఞాపికను అందుకుంటున్న అశోక్ రెడ్డి



కున్ హ్యుందాయ్ ఏజీఎం అమిత్



ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ తరపున జ్ఞాపికను అందుకుంటున్న సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్



జీబీఆర్ డెవలపర్స్ తరపున గోపాల్ రెడ్డి



మురుగన్ వీల్స్ కేర్ అధినేత రఘునాథ్ గౌడ్



వరుణ్ మోటార్స్ (బేగంపేట) మేనేజర్ శ్రీకాంత్



కీబోర్డ్ ప్లేయర్ మురళీ



జయకుమార్ ఆచార్య తబలా విద్వాంసుడు



చందనా బ్రదర్స్ అమీర్‌పేట జనరల్ మేనేజర్ శ్రీనివాస్



హైబిజ్ టీవీ తరపున చైతన్య



ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్‌ఫ్రా ఎండీ శ్రీనివాస్‌రెడ్డి